సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 2 డిసెంబరు 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 279



# ప్రభంజనం

4

## మెడమీద కత్తిపెట్టి ఆస్తులు కొట్టేస్తున్న జె-గ్యాంగ్!

పోలవరంలో చంద్రన్న ధర్మాగ్రహం 6



## జనం నిన్నెలా నమ్ముతారు జగన్‌రెడ్డీ?

- సొంత బాబాయిని చంపించేశావ్
- తల్లీ, చెల్లిని తరిమేశావ్
- తోడు దొంగలకు పదవులు పంచావు

5

# మహాపురుషుడి మైలురాళ్లు



## కలర్ సినిమా

తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి పూర్తి నిడివి కలర్ సినిమాగా రూపొందించిన చిత్రం 1963లో అన్న ఎన్.టి.ఆర్ నటించిన "లవకుశ"

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ





## ఎన్‌టిఆర్ బేబీ కిట్స్

అప్పడే పుట్టిన శిశువులకు అవసరమైన వస్తువులను బాలింతలకు పంపిణీ చేసే పథకానికి 2016లో శ్రీకారం చుట్టారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


ఆడబిడ్డలకు సమాన హక్కులు,
సమాన అవకాశాలు ఇవ్వడమే
తెలుగుదేశం సిద్ధాంతం


గిరిజనులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
143
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
వైసీపీ మేనిఫెస్టో 2019
FAIL
మేనిఫెస్టో
ఎస్సీ & ఎస్టీ
ఎస్సీ, ఎస్టీ సంక్షేమం
ఎస్సీ సబ్‌ప్లాన్‌ను పారదర్శకంగా అమలు చేస్తాం.
నేడు
సబ్‌ప్లాన్ చట్టానికి
తూట్లు పొడుస్తూ
మూడున్నరేళ్లలో రూ.8,548
కోట్లు దారిమళ్ళించి
దోచుకున్నారు.
పదవులన్నీ జగన్‌రెడ్డి వర్గానికి... కష్టాలు, నష్టాలు ఎస్సీలకు



# మెడమీద కత్తిపెట్టి ఆస్తులు కొట్టేస్తున్న జె-గ్యాంగ్!

- రాష్ట్రాన్ని నలుగురు రెడ్లకు రాసిచ్చేసిన జగన్‌రెడ్డి
- అన్యాయాన్ని ప్రశ్నిస్తే పోలీసులు గోడలుదూకి వచ్చేస్తారు
- పోలవరం ప్రాజెక్టును సందర్శించే హక్కు నాకులేదా?
- రాష్ట్రానికి పట్టిన శని, ప్రజలపాలిట భస్మాసురుడు జగన్
- కొవ్వూరు రోడ్ షోలో నిప్పులు చెరిగిన చంద్రబాబునాయుడు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - రాజమండ్రి)

ప్రజల మెడమీద కత్తిపెట్టి మీ ఆస్తి ఇస్తావా, చస్తావా అంటే ఎవరైనా ఏంచేస్తారు...ఇప్పుడు విశాఖ లో అదే జరిగింది... అక్కడ ప్రభుత్వ స్థలాలతోపాటు ప్రైవేటు ఆస్తులను కూడా జె-గ్యాంగ్ బలవంతంగా ఆక్రమించారు...ఆస్తుల కంటే ప్రాణాలు కాపాడుకోవ డమే ముఖ్యమని ప్రజలు భావించే పరిస్థితి కల్పించా రని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా పర్యటన లో భాగంగా రెండోరోజైన గురువారం కొవ్వూరులో అధినేత నిర్వహించిన రోడ్ షోకు ప్రజలనుంచి అనూ హ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా చంద్రబా బు మాట్లాడుతూ ఏదైనా ఇబ్బందుల్లో ఉంటే మనల్ని రక్షించడానికి పోలీసులు రారు...అన్యాయాన్ని మనం ప్రశ్నిస్తే మాత్రం పోలీసులు గోడలు దూకివచ్చేస్తున్నా రని ఎద్దేవా చేశారు.పోలీసులపైనా ఒత్తిళ్లు ఉన్నాయి. వారి మెడపై కూడా కత్తిపెట్టి మనపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. వాస్తవానికి వారికి కూడా ఇబ్బందులు ఉన్నాయి..సమయానికి జీతాలు రావడం లేదు...రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడితప్పింది... అం దుకే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో కార్యక్రమా న్ని చేపట్టామని చెప్పారు.జగన్‌సంక్షేమం పేరుతో బట న్ నొక్కడం పెద్ద యాక్షన్. సాయంత్రం అసలు బటన్ నొక్కి మద్యం,గనులు, శాండ్ పేరుతో వేలకోట్లు దోచే స్తున్నాడని దుయ్యబట్టారు.కొవ్వూరు సభలో చంద్ర బాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## పోలవరం కష్టాన్ని నీళ్ల పాల్జేశాడు!

జనం కష్టాల్లో ఉంటే జగన్ నవ్వుతుంటాడు... వరదలకు వెళ్లి నవ్వుతాడు...పరామర్శకు వెళ్లి నవ్వుతాడు...ఏం చెప్పాలి ఈ సిఎంకు? పోలవరం 72 శాతం పూర్తి చేసిన నన్ను పోలవరం వెళ్లకుండా అడ్డుకున్నారు. పోలవరంలో కీలక పనులు అన్నీ నాడు పూర్తి చేశాం. 2019 మేలో జగన్ ఐరన్ లెగ్ వచ్చింది...పోలవరంపై పడింది. బాధ్యత ఉండే సిఎం అయితే తెలియని విషయాలు తెలుసుకోవాలి. పుట్టుక తో అన్నీ తెలియవు...నలుగురితో మాట్లాడి తెలుసు కోవాలి. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పోలవరం రివర్స్ టెండర్‌చేశాడు. పోలవరం ప్రాజెక్టు నీళ్ల పాలు అయ్యింది. 7మండలాలు ఎపిలో కలిపితేనే సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తాను అని నాడుచెప్పాను. దీంతో 7 మండలాలు కేంద్ర ప్రభుత్వం ఏర్పడక ముందే ఎపిలో కలిపారు. చిన్నబిడ్డను పెంచినట్లు పోలవరాన్ని పెంచాను. పోలవరంను చూసి ఇదేం ఖర్మ అని అనిపి స్తోంది. పోలవరం వచ్చి ఉంటే అన్ని ప్రాంతాల్లో నీళు ఇచ్చే వాళ్లం. పోలవరం కల నిజం అయ్యే సమయం లో జగన్ వచ్చి నాశనం చేశాడు. పోలవరం ప్రాజెక్టు ను 41.15మీటర్ల వరకే కట్టిదాన్ని బ్యారేజ్‌గా మారు స్తాడట.పోలవరం నీళ్లువస్తే నాకు ఒక్కడికే లాభమా... ప్రజల కోసం పోలవరం కట్టాలి అనుకున్నాను.

## నేను పోలవరం వెళ్లకూడదా?

నేను పోలవరం చూడడానికి వెళితే పోలీసు అధి కారులు రావడానికి వీలు లేదు అంటున్నారు. పోల వరం నిర్మాణం చేసిన నాకే వెళ్లడానికి హక్కు లేదు అంటే ఎలా? ఈ రాష్ట్రంలో ఒక ఉన్మాది పాలన నడు స్తుంది. ఈ సైకో పాలన వద్దు...సైకిల్ పాలన కావా లి. అప్పుడే మన జీవితాలు ఆనందంగా ఉంటాయి. తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలి అంటే మళ్లీ టిడిపి రావాలి అని జనం కోరుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తం గా ఇదే స్పందన కనిపిస్తుంది. తమ్ముళ్లూ... మళ్లీ జాబు రావాలి అంటూ బాబు రావాలి అని అంతా అంటున్నారు. 2014 తరువాత రాష్ట్రానికి రూ.16 లక్షల కోట్ల పెట్టుబడి తెచ్చాను. 5 లక్షల మందికి ఉద్యోగాలు తెచ్చాను. నాడు తెలంగాణలో నా తరు వాత వచ్చిన ముఖ్యమంత్రులు, వైఎస్ ఆర్ హైటెక్ సిటీ కూలగొట్టి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరి గేదా? జగన్ మూడున్నరేళ్లలో ఒక్క రూపాయి పెట్టు బడి తెచ్చాడా...ఒక్క టీచర్ ఉద్యోగం ఇచ్చాడా? నాకు ముఖ్యమంత్రి పదవి కొత్త కాదు...మళ్లీ గెలిస్తే నేనేమ న్నా రికార్డు క్రియేట్ చేస్తానా? ఇప్పటికే ఉమ్మడి రాష్ట్రంలో 9 ఏళ్లు సిఎంగా రికార్డు నా పేరుతోనే ఉం ది. నాకు సిఎం పదవి కాదు...నా అవేదన, తపన ఈ రాష్ట్రం గురించి.

## జగన్ విధ్వంసపాలనతో అన్నదాత కుదేలు

పాలకులు ఏవైనా కొత్త పాలసీ తీసుకువస్తే పదిమందికి మేలు జరగాలని కోరుకుంటారు. కానీ రాష్ట్రంలో అందుకు భిన్నంగా జరుగుతోంది. స్వార్థం అవినీతి వల్ల ధాన్యం డబ్బులు కూడా దక్కని పరిస్థితి. జగన్ విధానం వల్ల ఆక్వా రంగం పూర్తిగా దబ్బతింది. దీనిపై ఆధారపడిన వారు నష్టపోయారు. రాష్ట్రంలో ఒక్క రైతు కూడా ఆనందంగా లేదు. ఒక్కో రైతుపై సగటున రూ. 2.74 లక్షల అప్పు ఉంది. రైతు ఆత్మహత్యల్లో దేశంలో ఎపి మూడో స్థానంలో ఉంది. ఈ స్థాయిలో ప్రభుత్వ అస్తులు ఎవరైనా తాకట్టు పెట్టారా...ఇన్ని అప్పులు చేశారా? మీరు ఇలాగే ఉంటే మీ ఆస్తులు కూడా తాకట్టు పెడతారు. అప్పులు చేసే ముఖ్యమంత్రి సమర్థుడా...సంపద సృష్టించేవారు సమర్థులా? సంపద సృష్టి తెలిసిన పార్టీ తెలుగు దేశం పార్టీ హైదరాబాద్ లో హైటెక్ సిటీ కట్టిన తరువాత అక్కడ ముఖచిత్రం మారిపోయింది.

## కులంపేరుతో అమరావతిని చంపేశారు!

హైదరాబాద్ లాగానే అమరావతిని అభివృద్ధి చేద్దా మని భావించాను. ఇందుకోసం రైతులు 33 వేల ఎకరాల భూములు ఇచ్చారు. అమరావతి పూర్తి చేసి ఉంటే 3 లక్షల కోట్ల ఆస్తులు రాష్ట్రానికి వచ్చేవి. అమరావతికి కులం పేరు పెట్టి దాన్ని చంపేశారు. నేను ఎప్పుడైనా ఒక్క కులానికి మద్దతు ఇచ్చిన సందర్భం ఉందా? నా పక్కన నలుగురు ఉంటే... వాళ్లు ఎవరు అనేది కూడా చూసుకుంటా...అంత ప్రాధాన్యం ఇస్తాను. సిఎం, డిజిపి, సిఎస్, సలహా దారు సజ్జల అంతా కడప జిల్లానే. రాష్ట్రాన్ని సాయి రెడ్డి, సజ్జల రెడ్డి, పెద్దిరెడ్డి, వైవి సుబ్బారెడ్డికి అప్ప జెప్పాడు..మీ పార్టీలో ఇక వేరే మగాళ్లు లేరా...

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# మెడమీద కత్తిపెట్టి ఆస్తులు కొట్టేస్తున్న జె-గ్యాంగ్!



అంతా ఒకవర్గం వాళ్లే ఉండాలా? వెనుకబడిన వర్గాలకు ఏం పదవులు ఇచ్చారో ఈ సిఎం చెప్పాలి. మేంబిసిలకు చేం చేశామోచెపుతాం..చర్చకు సిద్ధమా?

## నా జీవితం తెరచిన పుస్తకం

నా జీవితం తెరచిన పుస్తకం...ఎప్పుడూ తప్పు చెయ్యను. తప్పుడు మాటలతో అసత్య ప్రచారాలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ఉతికి ఆరేస్తా. అన్నా క్యాంటీన్ ఏం పాపం చేసిందని జగన్ తీసి వేశాడు. తమిళనాడులో అమ్మ క్యాంటీన్‌ను కొత్తగా వచ్చిన సిఎం స్టాలిన్ దాన్ని కొనసాగించాడు. అధికా రంలోకి వచ్చిన తరువాత అన్నా క్యాంటీన్ ను ప్రతి మండలంలో పెడతాను. 200 రూపాయాల పెన్షన్ 2,000 చేసింది ఎవరు....ఇదీ సంక్షేమం అంటే. జగన్ పెన్షన్ 3 వేలు చేస్తాను అన్నాడు... చేశాడా? చంద్రన్న బీమా కింది సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.5 లక్షలు ఇచ్చాను. ప్రజలకు ఇచ్చే బీమా పైనా కోతలు పెట్టారు. విద్యార్థు లకు విదేశీ విద్య రావడం లేదు. రంజాన్ తోఫా రావడం లేదు...సంక్రాంతి కానుక రావడం లేదు. ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు న్యాయం చెయ్యకుండా ఏ చేశాడు ఈ సిఎం? నా కంటే ప్రజలు ఎక్కువ ఆవే శంగా ఉన్నారు. నేను సిఎంగా ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులు వచ్చాయా... పోలీసులు అనవసరంగా గోడలు దూకారా...ఇప్పుడు ఎందుకు పోలీసులు అలా చేస్తున్నారు? ఈసారి రాష్ట్రాన్ని కాపాడుకోక పోతే... 2024ఎన్నికలు రాష్ట్రానికి చివరిఎన్నికలు అవుతాయి.

## రాష్ట్రప్రజల పాలిట భస్మాసురుడు

పిల్లలకు జగన్ కంసమామ... రాష్ట్రప్రజల పాలిట భస్మాసురుడు. శివుడి వద్ద వరం తీసుకుని భస్మాసురుడు శివుడినే భస్మం చెయ్యాలి అనుకున్నాడు. జగన్‌కు బ్లూ మీడియా ఉంది. వాలంటీర్లు ఉన్నారు. నా వెంట 5కోట్లమంది ప్రజలు ఉన్నారు. బ్లూ మీడియాను పెట్టుకుని జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నాడు. తన సభకు నల్ల చున్నీలతో వచ్చారని మహిళల చున్నీలు లాగేశారు. నాపై అవినీతి ఆరోపణలు చేసి తవ్వుతూనే ఉన్నాడు. తవ్వితవ్వి ఏం చేస్తాడు. ఎలుక తోకను కూడా పట్టుకోలేదు. మహిళలకు గౌరవం పెంచిన పార్టీ తెలుగు దేశం పార్టీ. మహిళలకు విద్యలో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం. ఆడ బిడ్డల తల్లిదండ్రులను గౌరవంగా చూసే పరిస్థితి తీసుకువచ్చింది టిడిపినే.

## రాష్ట్రానికి పట్టిన శని జగన్ రెడ్డి

జగన్ రాష్ట్రానికి పట్టిన శని...దాన్ని వచ్చే ఎన్నిక ల్లో వదిలించుకుందాం. ప్రజల్లో ఉత్సాహం చూసిన తరువాత నాకు నమ్మకం కలిగింది.ఎప్పుడు ఎన్నికలు పెట్టినా జగన్‌ను, వైసిపిని బంగాళా ఖాతంలో కలప డానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. నీ ముద్దులుపోయి గుద్దులు మిగిలాయి అని జగన్‌కు చెప్పండి. గట్టిగా ప్రశ్నించండి. అడుగడుగునా జనం తరలి రావడంతో రోడ్ షోలు ఆలస్యం అవుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో వందలసార్లు తిరిగిఉంటాను. పుష్కరాల్లో కూడా ఇక్కడే ఉన్నా. కానీ జీవితంలో ఇంత స్పందన ఎప్పుడూ చూడలేదు. తెలుగు తమ్ముళ్లు ఆవేశంతో ఉన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్ ను చిత్తు చిత్తుగా ఓడించాలని జనం ఊగిపోతున్నారని అన్నారు. గతమూడున్నరేళ్లుగా నిత్యావసర వస్తువుల ధరలు భారంగా మారిపోయాయి. మంచి తిండి కూడా తిన లేని పరిస్థితి. కరెంట్‌చార్జీలు, ఆర్టిసి టిక్కెట్ ధరలు పెరిగాయి. చివరికి చెత్తమీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని చంద్రబాబునాయుడు నిప్పులు చెరిగారు.

# జనం నిన్నెలా నమ్ముతారు జగన్‌రెడ్డి?

- బాబాయిని చంపించేశావు...
- సొంత తల్లి, చెల్లిని తరిమేశావు...
- నీ సహనిందితులకే పదవులు పంచావు!
- జగన్ రెడ్డికి ఒక్కఛాన్స్ ప్రజలపాలిట ఖర్మ
- టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - మంగళగిరి)





సొంత బాబాయ్‌ని చంపించేశావు.. తల్లి, చెల్లిని తరిమేశావు... జనం నిన్నెలా నమ్ముతారు జగన్‌రెడ్డీ అంటూ టీడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. ఒక్క ఛాన్స్ అని అడిగి గద్దె నెక్కిన జగన్ రాష్ట్ర ప్రజల పాలిట ఖర్మగా మారారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం మోరంపూడిలో గురువారం జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశ్నావళితో ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. నారా లోకేష్ మాట్లాడుతూ అక్రమాస్తుల కేసులో సహనిందితుల్ని నమ్ముకున్న నిన్నెలా జనం నమ్ముతారు జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. నమ్మి ఒక్క అవకాశం ఇచ్చినందుకు ఉద్యోగులు, విద్యార్థులు, యువత, మహిళలు, రైతుల్ని జగన్ నట్టేట ముంచారని ఆరోపించారు. అవినీతి డబ్బు, దౌర్జన్యాలు, కబ్జాలు, విధ్వంసాన్ని నమ్ముకున్న జగన్‌రెడ్డిని సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు. తనకి ఛానెల్స్, పేపర్స్ లేవని నిస్సిగ్గుగా అబద్ధాలు చెబుతున్న జగన్‌రెడ్డి అక్రమాస్తుల పుత్రిక సాక్షి, దానికి అనుబంధంగా పని చేస్తున్న బ్లూ మీడియా ఎవరివో చెప్పాలని నిలదీశారు. అన్నివర్గాలకు అన్యాయం చేసి.. తన కులం, ప్రాంతం, మతం వారికే పదవులు కట్టబెడుతున్న జగన్ రెడ్డిని గద్దె దింపేందుకు జనం ఎదురుచూస్తున్నారని తెలిపారు. చంద్రబాబు గారు మళ్లీ వస్తేనే బాగుపడతామని ప్రజలు నినదిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అధిక ధరలు, పన్నుల భారం తీవ్రంగా ఉందని గ్రామస్తులు లోకేష్‌కి వివరించారు. రోడ్లు, కాలువలు లేక నానా ఇబ్బందులూ పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వంతెన లేక మూడు కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని వాపోయారు. ఇప్పటివరకూ గ్రామస్తులు అందజేసిన సమస్యలన్నీ నమోదు చేసుకున్నామని.. టిడిపి ప్రభుత్వం రాగానే అన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# పోలవరంలో చంద్రన్న ధర్మాగ్రహం!

## ప్రాజెక్టుకు వెళ్లకుండా అడ్డుకోవడంపై నిరసన ♦ శ్రేణులతో రోడ్డుపై బైఠాయించిన అధినేత



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - పోలవరం)

పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లడానికి ప్రయత్నించిన తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడును పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేనందున ప్రాజెక్టు వద్దకు వెళ్లడం కుదరదని అక్కడి డిఎస్పీ తెల్చి చెప్పారు. వాహనాలు అడ్డుపెట్టి టిడిపి అధినేతను, నాయకులను అడ్డుకున్నారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసిన అధినేతపార్టీ ముఖ్యనేతలతో కలిసి రోడ్డుపైనే బైఠాయించారు. మేము తీవ్రవాదులమా, ఎందుకు అనుమతించరని నాయకులు పోలీసులతో నాయకుల వాగ్వాదానికి దిగారు. ఈసందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పోలవరం రోడ్ షో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... పోలవరం ముంపు మండలాలను ఎపిలో కలిపితేనే సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తాను అని నాడు చెప్పాను. అప్పుడు ప్రధాని సహా కేంద్ర పెద్దలు ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా ప్రభుత్వం ఏర్పడకముందే ఏడుమండలాలు ఎపిలో కలుపుతూ నిర్ణయం తీసుకున్నారు. నేను పోలవరం చూడటం కొత్తకాదు...సీఎంగా ఉన్నప్పుడు నెలకు ఒక్కసారి వచ్చిప్రాజెక్టు పనులను పరిశీలించాను. ఇప్పుడు ప్రాజెక్టు పరిశీలనకు వస్తే అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పోలవరంలో చంద్రబాబునాయుడు ఏమన్నారో అయన మాటల్లోనే..!

### నాకు పోలవరం వెళ్లే అర్హతలేదా?

కిరణ్ కుమార్‌రెడ్డి హయాంలో పోలవరం టెండర్లు రద్దు చేశారు. వైఎస్ హయాంలో ప్రాజెక్టు పనులు జరగలేదు. పోలవరం కోసం రైతులు, గిరిజనులు త్యాగం చేశారు. ఒక ప్రాజెక్టు వల్ల లాభం పొందే వారితో పాటు...నష్టం పోయేవారికి కూడా న్యాయం చెయ్యాల్సి ఉంటుంది. పునరావాసం కోసం నాడు కాలనీలు కట్టాము.వెడల్పైన రోడ్లు కట్టి కాలనీలు నిర్మించాం. 28 సార్లు పోలవరం వచ్చాను.....82 సార్లు సోమవారాన్ని పోలవారంగా మార్చుకుని సమీక్షలు చేశాం. నిర్వాసితులకు నచ్చజెప్పి పనులు పూర్తి చేశాము. 72 శాతం ప్రాజెక్టు పూర్తి చేసిన నేను, మాజీ ముఖ్యమంత్రిగా పోలవరం వెళ్లే అర్హత నాకు లేదా.? నేను పోలవరం వెళుతుంటే ఉన్మాద పాలనలో అడ్డుకున్నారు. 28 సార్లు నేను ప్రాజెక్టుకు వెళితే లేని నక్సలైట్ల సమస్య, భద్రత సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది? ఇప్పుడు వద్దు అన్నారు....రేపు ఉదయం వస్తా...లేదా మళ్లీ మళ్లీ వస్తా....ఎప్పుడు రావాలో అధికారులు చెప్పాలి. పోలవరం గురించి రాష్ట్రంలో ఉండే ప్రజలు అంతా ఆలోచించాలి.

### ముంపు ప్రాంతాలతో ప్రత్యేక జిల్లా!

పోలవరం రాష్ట్రానికి ఒక వరం... రాష్ట్రానికి కరువు లేకుండా చేసే ప్రాజెక్టు పోలవరం. టిడిపి అధికారంలోకి వచ్చాక ముంపు ప్రాంతాలను కలిపి పోలవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా చేస్తా అని ప్రకటిస్తున్నా. 1999లో విజన్ 2020 అని చెప్పాను... ఇప్పుడు నిజం అయ్యింది. అందుకే 2014లో విజన్ 2029 అని చెప్పాను. పుట్టే పిల్లల కోసం కూడా ప్రణాళికలు పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. పిల్లలకు మంచి ఉద్యోగాలు రావాలి...కానీ జగన్ ప్రభుత్వంలో ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు. యువత తమ భవిత కోసం పోరాటానికి సిద్దంగా ఉండాలి. కేసులు పెడితే భయపడతారా? ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం అనేది కొత్త సాంప్రదాయం. మనం భయపడి ఇంట్లో పడుకుంటే శాశ్వతంగా ఇంట్లో పడుకుంటాం. ఉద్యోగాలు అడిగితే.. గంజాయి ఇస్తున్నారు. అందుకే యువతను పోరాటానికి సిద్ధమవ్వాలని కోరుతున్నా. ధాన్యానికి గిట్టుబాటు ధర రావడం లేదు...ఒక్క రైతు కూడా సంతోషంగా లేరు. పామాయిల్ కు మద్దతు ధర ఇవ్వడం లేదు. తెలంగాణలో రేటు వస్తుంది... ఎపిలో ఎందుకు పామాయిల్‌కు మద్దతు ధర రావడం లేదు? మోటార్లకు మీటర్లు పెట్టి ఈ సిఎం రైతుల మెడకు ఉరితాళ్లు వేస్తున్నాడు.

### టిడిపి వచ్చి ఉంటే ప్రాజెక్టు పూర్తయ్యేది!

పోలవరం పూర్తి అయితే అన్ని ప్రాంతాలకు నీరు వస్తుంది. కరవు అనేది లేకుండా ఉండాలని నేను కలలుకన్నాను.మీకోసం కలలుకనడం తప్పా... పట్టిసీమ కడుతుంటే ఇక్కడి రైతులు సహకరించారు. తెలుగుదేశం అధికారంలో ఉండి ఉంటే పోలవరంపూర్తి అయ్యేది. పోలవరం గ్రామం ఒక పట్టణం అయ్యేది. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పనులు పరిగెత్తాయి. జగన్ సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పోలవరం రివర్స్‌టెండర్ అని చెప్పాడు. నిర్మాణ సంస్థను మార్చవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి పిపిఎ స్పష్టంగా చెప్పింది. ఈసైకో ముఖ్యమంత్రి పిపిఎ మాట వినలేదు. జగన్ పిపిఎ మాట వినకపోవడం వల్ల నష్టం రాష్ట్రానికి,ప్రజలకు. అందుకే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనిఅంటున్నా. కేంద్రం నిధులు ఇచ్చే ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. పోలవరం పూర్తై ఉంటే దక్షిణ భారతదేశంలో ఉత్తమ ఫలితాలు సాధించేవాళ్లం.

### చింతలపూడిని కూడా నాశనం చేశారు!

చింతలపూడి ప్రాజెక్టును ఇలాగే చేశారు. సత్యసాయి డ్రింకింగ్ వాటర్ స్కీంను నిలపివేశారు. వెస్ట్ గోదావరి జిల్లాలో అప్ ల్యాండ్స్ కోసం సత్యసాయి బాబా నాడు నీటి పథకంఇచ్చారు. ఇప్పుడు ఆ పథకానికి కరెంట్ బిల్లులు కూడా కట్టడం లేదు. వందల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు తెస్తే కనీసం కరెంట్ చార్జీలు కట్టకుండా పథకం నిలిపివేశాడు. నన్ను అడ్డుకున్న డిఎస్పిని అడిగాను...ఎప్పుడు రమ్మంటారో చెప్పమని అడిగాను. మనల్ని రానివ్వని సిఎం జగన్ ను గద్దె దింపుదాం.

### సిగ్గుంటే రాజీనామా చేయాలి!

సిఎం బాబాయి వివేకా హత్యపై ఏం చెప్పారో చూశారు కదా? సుప్రీంకోర్టు తీర్పుపై జగన్‌ను అడుగుతున్నా... సిగ్గుంటే జగన్ రాజీనామా చేసి వెళ్లాలి. ఒక ఆడబిడ్డ తండ్రికి జరిగిన అన్యాయంపై పోరాడుతోంది. ఆడబిడ్డ పోరాటాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి. పులివెందుల కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు సునితా రెడ్డి పోరాడింది. కేసును తెలంగాణకు బదిలీ చేయించింది.చెల్లికి న్యాయం చెయ్యని వ్యక్తి, బాబాయిని కనికరించని సిఎం ప్రజలపై కనికరం చూపుతారా? సంక్షేమ కార్యక్రమాలు పోయాయి.. అభివృద్ధి ఆగిపోయింది.నేడు రాష్ట్రంలోమద్యం,ఇసుక, ల్యాండ్, రెడ్‌శాండిల్ మాఫియా మొదలుపెట్టారు. రాష్ట్రంలో ఈ అక్రమార్కులు ఏమీ వదలడం లేదు.

### గిరిజన ద్రోహి జగన్!

గిరిజనుల కోసం తెచ్చిన కార్యక్రమాలు అన్నీ జగన్ రెడ్డి రద్దు చేశాడు, ఏజెన్సీలో కాఫీ తోటలు ప్రోత్సహించాను. మొన్న గోదావరికి వరదలు వస్తే ప్రజలను జగన్ వరదలకు వదిలేశాడు. గోదావరికి వరదలు వస్తే నేనే అన్ని ప్రాంతాలు తిరిగి చేతనైన సాయం చేశాను. కులం, మతం, ప్రాంతం పేరుతో జగన్ చిచ్చుపెడతాడు. హైకోర్టు విషయంలో సుప్రీం కోర్టుకు ఏంచెప్పారు. సిగ్గుందా వీళ్లకు? ముఖ్యమంత్రి అన్ని మతాలను గౌరవించాలి... కానీ రాష్ట్రంలో అందుకు భిన్నమైన పాలన ఉంది. వరద వచ్చింది అంటే నవ్వుతాడు....చావుకు వచ్చి నవ్వుతాడు....ఈ సిఎం పైశాచిక ఆనందం పొందుతున్నాడు. నిర్వాసితులకు జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.

# బీసీలంతా కలసి జగన్‌రెడ్డిని ఉతికి ఆరేయండి!

## జగన్మోసంపై ప్రజలను చైతన్యవంతులను చేయండి ◆ జంగారెడ్డిగూడెం ఆత్మీయ సమావేశంలో చంద్రన్న

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - జంగారెడ్డిగూడెం)

బీసీల కోసం 56 కార్పొరేషన్లు పెట్టానంటున్న జగన్‌రెడ్డి..ఏ కార్పొరేషన్ ద్వారా ఎంత ఖర్చు చేశాడో సమాధానం చెప్పగలరా అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నిలదీశారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో వివిధవర్గాల బీసీలతో అధినేత గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి చేసిన ద్రోహాన్ని గుర్తించే కొంతమంది ఛైర్మన్లు రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. ఈ దుర్మార్గపు జగన్‌రెడ్డిని గద్దె దించేందుకు..బీసీలంతా ఏకమవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. 54సాధికార కమిటీ సభ్యులు ప్రజల్లోకి వెళ్లి.. జగన్‌రెడ్డిని ఉతికి ఆరేయండి. జగన్‌రెడ్డి చేస్తున్నదగా,దుర్మార్గాన్ని ప్రజలకు వివరించి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాష్ట్ర భవిష్యత్తును పునర్నిర్మించుకుందామని అన్నారు.సమావేశంలో చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే..!

### టిడిపి అంటేనే బీసీల పార్టీ!

టీడీపీ అంటే బీసీలు.. బీసీ అంటే టీడీపీ. స్వాతంత్ర్యానంతరం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లతో కొంత న్యాయం జరిగింది. కానీ.. 50శాతానికి పైగా జనాభా కలిగిన బీసీలు తొలి నుండి నష్టపోయారు. చేతి వృత్తులు, కుల వృత్తులపై ఆధారపడిన బీసీలు ఆధునిక కాలంలో అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారు. అందుకే నాడు ఎన్టీఆర్ బీసీలను ఆదుకోవడమే ధ్యేయంగా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారు. వేలాది మంది బీసీలను నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశంపార్టీ.యనమల రామకృష్ణుడు, కె.ఇ.కృష్ణమూర్తి, అయ్యన్న పాత్రుడు, ఎర్రన్నాయుడు.. లాంటి ఉద్దండుల ఖార్ఖా?నా మన తెలుగుదేశం పార్టీ.

### బీసీలను అణగదొక్కుతున్న జగన్

బీసీలు రాజకీయాల్లో రాణించాలి. రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగేలా చేయడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 24 శాతం ఉన్న రిజర్వేషన్లను 34శాతానికి పెంచాం.కానీ ఈ జగన్‌రెడ్డి ఆ రిజర్వేషన్లను 24శాతానికి కుదించాడు. 16,800 మందికి పదవులు దూరం చేశాడు. ఈ రోజు జగన్ రెడ్డి బీసీలకు పదవులిచ్చాం. ఉద్ధరించాం అంటున్నాడు. ఏం ఉద్ధరించాడు? ఒకరికి పదవి ఇచ్చి వారి నెత్తిపై సొంత వ్యక్తిని ఇంఛార్జిగా పెట్టి పెత్తనం చెలాయిస్తున్నాడు. బీసీలు ఐక్యంగా ఉండడం ఇష్టంలేక వారి మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నాడు. ఉద్దేశ్యపూర్వకంగా కులాల మధ్య చిచ్చు పెట్టి, బీసీలను అణగదొక్కి రాజకీయంగా లబ్ది పొందాలనుకుంటున్నాడు. మరోవైపు బీసీలను ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకున్నాం. కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం రుణాలిచ్చాం. ఆదరణ పరికరాలతో చేతివృత్తుల వారుమరింత ఆదాయంపొందేలా చేశాం. 140 కులాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా నాడు చర్యలు తీసుకుంటే.. జగన్ రెడ్డి అన్నింటినీ నాశనం చేసి బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడు.



### జగన్మోసాన్ని జనంలో ఎండగట్టండి

తెలుగుదేశంపార్టీ తరపున 54 బీసీ సాధికార కమిటీలు ఏర్పాటు చేశాం. ఈ కమిటీలన్నీ ప్రజల్లో తిరిగి ఆయా కులాల్లోని ప్రజల అవసరాలు తెలుసుకోండి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మెరుగైన స్థానంలో నిలిచేందుకు ఏం చేయాలో తెలుసుకుని చెప్పే.. భవిష్యత్తులో అండగా ఉంటాను. టీడీపీ ఐదేళ్ల పాలనలో సబ్‌ప్లాన్ ద్వారా రూ.36వేల కోట్లు కేటాయించి.. రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. కానీ.. ఈ జగన్‌రెడ్డి ఇంతవరకు ఏం ఖర్చు చేశాడో చెప్పే ధైర్యం ఉందా? అందరికీ ఖర్చు చేసిన నిధుల్ని బీసీలకు చేసినట్లు చెబుతున్నాడు. సబ్ ప్లాన్ నిధుల్ని బీసీల కోసం మాత్రమే ఖర్చు చేశాం. కానీ నేడు.. అమ్మఒడి, రేషన్, పెన్షన్, చివరికి ఇంటికి ఇచ్చే తాగునీటికి, వీధిలో వేసే రోడ్డుకు అయ్యేఖర్చును కూడా అందులోనే చూపిస్తున్నాడు. బీసీలకు జగన్‌రెడ్డి చేస్తున్న మోసాన్ని ప్రజల్లో ఎండగట్టండి.

### సొంత సామాజికవర్గానికే పదవులు

గతంలో వైఎస్ఆర్ బీసీల కోసం ఫెడరేషన్లు పెట్టాడు. నిధులివ్వలేదు. ఇప్పుడు కూడా అదే చేస్తున్నారు. ఆదరణ ద్వారా 124కులాలకు పరికరాలు అందించాం. 50శాతం జనాభాలో 142కులాలున్నాయి. అందులో ఏ కులానికి ఎంత ఖర్చు చేశారో చెప్పే ధైర్యం ఈ జగన్ రెడ్డికి ఉందా? జీవోలు కూడా ఇవ్వకుండా అంతా చీకటి పాలన పాలిస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అన్న జగన్‌రెడ్డి.. టీటీడీలో 37మంది సభ్యులుంటే.. ఇచ్చింది ముగ్గురికి. ఇదేనా 50 శాతం రిజర్వేషన్? 12యూనివర్శిటీలుంటే..టీడీపీ హయాంలో 9వర్శిటీలకు వీసీలుగా బీసీలను నియమిస్తే..ప్రస్తుతం 10యూనివర్శిటీల వీసీలు రెడ్లే, చివరికి వీసీలతో పాటు రిజిస్ట్రార్లుగా కూడా సొంత వర్గంతో నింపుకున్నారు.అసలు ఏమాత్రం సంబంధంలేని ఎన్టీఆర్ వర్శిటీకి కూడా రెడ్డిపేరు పెట్టుకున్నారు. బీసీలకు ఇబ్బందులకు గురిచేస్తే..ఊరుకునేది లేదని జగన్‌రెడ్డి గుర్తించాలి.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎప్పుడూలేని విధంగా.. ముఖ్యమంత్రి, డీజీపీ, సీఎస్ ఇలా మొత్తం వ్యవస్థను ఒక వర్గమే ఉంది. సలహాదారుల్లోనూ మొత్తం వారే. రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల్లోనూ మొత్తం వారే. రాష్ట్రాన్ని నాలుగు ముక్కలుచేసి నలుగురు రెడ్లకురాసిచ్చేసి..వారిని రాష్ట్రంపై పెత్తనం చేయిస్తున్నారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే తెలుగు దేశంపార్టీ నేతలుచూస్తూ ఊరుకోరు అని తెలుసుకోవాలి.

### జగన్ రెడ్డికి చుక్కలు చూపించడం ఖాయం

పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట అనే విషయం జగన్ రెడ్డికి తెలుసు. 2014 నాటి సీన్ 2024లో రిపీట్ అవుతుందని తెలిసి జగన్ వణుకుతున్నాడు. బీసీలను ఉద్ధరించానంటున్న జగన్ రెడ్డీ... ఆయా సామాజికవర్గాల్లో ఉన్న జనాభా ఎంత, ఇస్తున్న సాయం ఎంతమందికి? చెప్పాలి. సిగ్గుమాలిన ముఖ్యమంత్రి.. ఆడపిల్లల చున్నీలు కూడా తీసేయించిన ఈ పిరికి ముఖ్యమంత్రికి తెలుగుదేశం పార్టీ చుక్కలు చూపించడం తథ్యం. బెదిరించి, భయపెట్టి రాజకీయం చేస్తామంటే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాష్ట్రంలోని చెరువులు, రిజర్వాయర్లపై హక్కుల్ని మత్స్యకారులకు కల్పిస్తూ.. నాడు తెలుగుదేశం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. జగన్‌రెడ్డి జీవో నెం.217 ఇచ్చి ఆ హక్కుల్ని కూడా వారి నుండి లాక్కున్నారు. వాటిని కూడా తన బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. గీత కార్మికుల పొట్ట కొట్టి తన కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్ది ప్రాణాలు తీస్తున్నారు.

### ప్రజలను చైతన్యవంతులను చేయండి

జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" అనే కార్యక్రమం ఇచ్చాం. ప్రతి ఒక్కరూ జనాల్లోకి వెళ్లండి. రాష్ట్రానికి పట్టిన ఈ దరిద్రాన్ని వదిలించేలా ప్రజల్ని చైతన్యం చేద్దాం. 26 మంది బీసీ నాయకులను హత్య చేశారు. వందలాది మందిపై దాడులు చేశారు, తప్పుడు కేసులు పెట్టారు. ఇదేనా బీసీ సంక్షేమం? ఎవరో ఇద్దరి మధ్య గొడవలో హత్య జరిగితే కొల్లు రవీంద్రను జైల్లో పెట్టారు. ఫిర్యాదులో పేరు లేకపోయినా అయ్యన్నపై కేసు పెట్టారు. పెళ్లికి వెళ్లినందుకు యనమల రామకృష్ణుడి పై అట్రాసిటీ చట్టం కింద కేసుపెట్టారు. ఫోటో తీయడాన్ని ప్రశ్నించినందుకు 70ఏళ్ల వయసున్న అయ్యన్నపై రేప్ కేసు పెట్టారని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

# చంద్రన్నకు నీరాజనం















# ప్రజల్లోనే యువనేత



















# జగన్‌రెడ్డికి బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైంది

- దళిత ద్రోహి... రెడ్ల సేవలో తరిస్తున్న జగన్‌రెడ్డి
- జగన్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపెట్టాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు



అమరావతి, డిసెంబరు 1(చైతన్యరథం): దళితుల్ని అవమానిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి బుద్ధిచెప్పాల్సిన సమయం ఆసన్నమైందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు పిలుపు నిచ్చారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి జగన్‌రెడ్డి రాష్ట్రంలో దళిత జాతిపై కక్షకట్టి, దాడులు, హత్యలు, అత్యాచారాలు, వేధింపులతో వారిపై కక్ష తీర్చుకుంటున్నాడు. ప్రభుత్వశాఖల నియామకాల్లోనూ ఎస్సీ, ఎస్టీలను పూచికపుల్లల్లా తీసిపడేయడం బాధాకరం. ఆయన రెడ్ల సేవలో తరిస్తున్నాడు. దళితుల్ని మభ్యపెట్టి, వారిఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి, ముఖ్యమంత్రి కాగానే దళితులు, గిరిజనుల్నే నట్టేటముంచాడు.చిత్తూరు నుంచి విశాఖపట్నం వరకు ముఖ్యమైన స్థానాలు, కీలక పదవులన్నీ తన వర్గానికే కట్టబెట్టాడు.

### పంచాయతీరాజ్ ఈఎన్‌సీగారెడ్డి నియామకం దళితులకు అవమానమే

సీనియారిటీ ప్రకారం ఎస్సీ, ఎస్టీ అధికారులకు రావాల్సిన పదవుల్నికూడా జగన్‌రెడ్డి రెడ్లకే కట్టబెడుతున్నాడు. పంచాయతీరాజ్ శాఖలో ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ)గా నియమించిన సీవీ సుబ్బారెడ్డికి ఉన్న అర్హతేమిటో ముఖ్యమంత్రి చెప్పాలి. ఏ అర్హతతో తన వర్గం వ్యక్తిని జగన్ ఆ పదవిలో నియమించాడని దళితుల తరుపున ప్రశ్నిస్తున్నాం.

సుబ్బారెడ్డికి ముందు ఈఎన్ సీగా ఉన్న బి.సుబ్బారెడ్డి కూడా సక్రమంగా ఆ బాధ్యతల్లోకి రాలేదు. అప్పుడు కూడా ప్రభుత్వం లోపాయికారీ వ్యవహారంతోనే అతన్ని నియమించింది. తాజాగా జరిగిన సీవీ సుబ్బారెడ్డి నియామకంపై పంచాయతీరాజ్ శాఖలోని ఉద్యోగులు స్పందించాలి. నిబంధనలు కాదని, తన వర్గానికి జగన్‌రెడ్డి ఎలా మేలుచేస్తాడో ప్రశ్నించాలి. ప్రభుత్వంలోని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘం నేతలకు పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ నియామకంలో దళితులకు జరిగిన అన్యాయం కనిపించడంలేదా? సీనియారిటీ జాబితాలో తొలిస్థానంలో ఉన్న బాలునాయక్‌ని కాదని, ఎక్కడో 5వ స్థానంలో ఉన్న సుబ్బారెడ్డిని నియమించడం ముమ్మాటికీ దళితుల్ని అవమానించడమే. అణచివేయడమే. ఎస్సీ,ఎస్టీ అధికారులనుకాదని రెడ్లకు అగ్రతాంబూలం ఇవ్వడం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కాదా?

### జగన్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపెట్టాలి

అంబేద్కర్ సామాజిక అంతరాలు తొలగించడం కోసం రాజ్యాంగంలో దళితులకు హక్కులిస్తే, జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆ హక్కులన్నీ హరించుకుపోయాయి. సీనియారిటీ ప్రకారం ముందున్న బాలునాయక్‌ని కాదని, సుబ్బారెడ్డికి పదవి ఇవ్వడం ముమ్మాటికీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కిందకే వస్తుంది. ఈఎన్‌సీ నియామకం ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిందే. ఆయనకు తెలియకుండా జరిగిందని చెప్పి, దళితుల్ని ఏమార్చాలని చూస్తే కుదరదు.

విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లలో 95 శాతం రెడ్లే ఉన్నారు. డీఎస్పీ ప్రమోషన్లలో 40శాతం ప్రాధాన్యత రెడ్లకే ఇచ్చారు. అచ్చెన్నాయుడిపై కక్షసాధించడం కోసం, టెక్కలి డీఎస్పీగా హరినాథరెడ్డిని నియమించారు.జగన్ ప్రభుత్వంలో ఇప్పటి వరకు రెడ్లకే 800 పదవులు కట్టబెట్టాడు. టీటీడీ చైర్మన్ మొదలు, సలహాదారులు, ఇతరత్రా పదవుల్లో 800మంది రెడ్లున్నారు. కడప జిల్లా నుంచే సకలశాఖ మంత్రి సజ్జల, డీజీపీ, సీఎస్ పదవుల్ని రెడ్లకు కట్ట బెట్టాడు. అన్నిఅర్హతలు, సమర్థత ఉండి కూడా ఎస్సీ, ఎస్టీలు, బీసీ, మైనారిటీ అధికారులు జగన్ అధికారబలంతో అణచివేతకు గురవుతున్నారు.

### దళితులు, బీసీలు, మైనారిటీలకు నామ్ కే వాస్తే పదవులు

ఉన్నతమైన పదవులు, ముఖ్యమైన స్థానాలన్నీ రెడ్లకు ఇస్తున్న జగన్‌రెడ్డి, నామ మాత్రపు, ఎందుకూ పనికిరాని స్థానాల్లో మాత్రం ఎస్సీ, ఎస్టీలు, బీసీలను నియమిస్తూ,వారిని ఉద్ధరిస్తున్నట్లు మాట్లాడుతున్నాడు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోఉన్నప్పుడు ఎస్సీ,ఎస్టీ, బీసీలు అడిగినవాటిలో 90శాతం పనులు చంద్రబాబు పూర్తిచేశారు. జగన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ, బీసీలకు 10శాతం మేలు చేయకపోయినా, ఆయావర్గాలు స్పందిం చలేని దుస్థితిలో ఉన్నాయి. టీడీపీ అధికారంలో ఉన్న ప్పుడు 37మందికి డీఎస్పీ ప్రమోషన్లు ఇస్తే, 35మంది చంద్రబాబు సామాజికవర్గం వారే ఉన్నారంటూ, ఢిల్లీ నుంచి గల్లీవరకు జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేశారు. తరువాత అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వంలోని హోంమంత్రే అదిఅబద్ధమని అసెంబ్లీసాక్షిగా ఒప్పుకున్నారు. అబద్ధాలను నిజాలుగా నమ్మించడంలో జగన్‌రెడ్డిది అందెవేసిన చెయ్యని ఆనంద్‌బాబు మండిపడ్డారు.

---

## చంద్రబాబుని అడ్డుకోవడం పిరికి పంద చర్య

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్



విశాఖపట్నం, డిసెంబరు 1(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు వెళ్తున్న చంద్రబాబునాయుడుని పోలీసులు అడ్డుకోవడం పిరికి పంద చెర్య అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. పోలీసుల చర్యను గురువారం ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రజలకి ఏమి జరుగుతుందో తెలియాలని, పోలవరం పాకిస్థాన్‌లో ఉందా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడికి ప్రజల తరపున పోరాడే స్వేచ్ఛ లేదా అని అడిగారు. చంద్రబాబుని తక్షణం ప్రాజెక్టు వద్దకు అనుమతించాలని డిమాండ్ చేశారు.

నాడు విశాఖపట్నంలో రుషికొండపై జరుగుతున్న తవ్వకాలను చంద్రబాబు పరిశీలిస్తానంటే అడ్డుకున్నారని గుర్తు చేశారు. నేడు మళ్ళీ పోలవరం ప్రాజెక్టుని పరిశీలిస్తానంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఇవేమి చీకటి రాజకీయాలు? అక్రమాలు జరగకపోతే భయమెందుకు? అని అడిగారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 72శాతం పనులు పూర్తి చేశామని, నాడు ప్రాజెక్ట్ నిర్మాణం ఎలా సాగుతుందో ప్రజలకి కూడా చూపించామన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందని ప్రశ్నించారు. దయాఫ్రమ్ వాల్ ని నాశనం చేసింది నిజం కాదా అని అడిగారు. 3.5 ఏళ్లలో ఎంత ఖర్చు పెట్టారు ? ఎంత శాతం పూర్తి చేశారు? రివర్స్ టెండరింగ్ తో సాధించిందేంటి ? నిర్వాసితులని ఇంకెన్నాళ్లు గాలికి వదిలేస్తారు ? జగన్ రెడ్డికి ఇచ్చిన ఒక్క ఛాన్స్ తో పోలవరానికి ఇదేం ఖర్మ అని చింతకాయల విజయ్ ప్రశ్నించారు.

---

### చంద్రబాబు పోలవరం వెళ్తే

## కంపిస్తోన్న తాడేపల్లి ప్యాలస్

### తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు



అమరావతి, డిసెంబరు 1(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలవరం సందర్శనకు వెళ్తే తాడేపల్లి ప్యాలస్ ఎందుకు కంపిస్తోందని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ప్రశ్నించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో కొట్టేసిన వేలకోట్ల గుట్టు బయటపడుతుందనే కదా అనిఆయన గురువారం ఒక ప్రకటనలో అడిగారు. పోలీసుల్ని అడ్డపెట్టు కుని ఎన్నాళ్ళు మీ తప్పుల్ని, అక్రమాల్ని కప్పిపెట్టుకుంటారని జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీరు పోలవరంలో బొక్కేసిన ప్రతిరూపాయి కక్కిస్తామని హెచ్చరించారు.తాము అధికారంలోకి వచ్చిన తరువాత పోలవరం ప్రాజెక్టుని పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని శ్రీరామ్ చినబాబు హామీ ఇచ్చారు.

తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ




# తెలంగాణాలో అస్త్యవ్యస్థంగా భూపరిపాలన

◆ ప్రతి గ్రామంలోనూ పెరిగిన భూ సంబంధిత సమస్యలు ◆ పోడుభూముల పరిష్కారంపై నమ్మించి మోసగించారు

◆ స్థానిక సమస్యలపై ఆందోళనలు ఉద్ధృతం చేయాలి ◆ పినపాక, హుజూరాబాద్ అసెంబ్లీ సమీక్షల్లో జ్ఞానేశ్వర్

హైదరాబాద్ (చైతన్యరథం), డిసెంబర్ 1: మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్, పినపాక అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్యనాయకుల సమావేశం హైదరాబాద్‌లోని ఎన్టీ ఆర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి మహబూబ్ నగర్ పార్లమెంటు అధ్యక్షులు కొండపల్లి రామచంద్ర రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో సభ్యత్వ నమోదు, ఖమ్మం బహిరంగ సభ, సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై చర్చించి కార్యకర్తల అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సమావేశంలో టిడిపి టిఎస్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ముంపు మండలాల ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని అన్నారు. పినపాక, మణుగూరు, అశ్వాపురం,బూర్గంపాడు మండలాల్లో ముంపుసమస్య పరిష్కారంలో విఫలమయ్యారన్నారు. వరదబాధితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదు. చంద్రబాబు కట్టిన కరకట్టే భద్రాచలాన్ని కాపాడింది. ఆ కరకట్ట పూర్తిచేయడంలో కెసిఆర్ నిర్లక్ష్యం చేశారు. నేనే వచ్చి కూర్చుని పోడుభూముల లొల్లి పరిష్కరిస్తానన్న కెసిఆర్ మాటలు నీటిమూటలయ్యాయి. భూపాలన అస్త్యవ్యస్థం చేశారు. రైతుఆత్మహత్యలు పెరిగిపోయాయి. గిరిజన ఆడబిడ్డలపై అఘాయిత్యాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయి. గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ అతీగతీ లేదు. నిరుద్యోగం పెరిగిపోయింది. ఈసమస్యలపై స్థానికంగానే ఆందోళనలు చేపట్టాలని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. పార్టీలో లబ్ధిపొందిననాయకులు వెళ్లిపోయినా కష్టకాలంలో పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తలకు ధన్యవాదాలు. పార్టీ బలోపేతానికి మీరుచెప్పిన అభిప్రాయాలను అధినేత దృష్టికి తీసుకెళ్తా. అందరం కలిసి పినపాక అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీని గెలిపిద్దాం. పినపాకతోనే తెలుదేశం విజయాలకు నాంది పలుకుతామని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు.



## తెలంగాణాలో పార్టీకి బలమైన కేడర్!

పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రవ్యవహారాల సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో పార్టీకి బలమైన క్యాడర్ ఉందన్నారు. కెసిఆర్ బిఆర్ ఎస్ పార్టీని పెట్టడంతో తెలంగాణా నినాదాన్ని కోల్పోయారని అన్నారు. పార్టీకి ఇప్పుడు మంచి ఊపు వచ్చిందని, జ్ఞానేశ్వర్ కు అందరం సహకరిద్దామని అన్నారు. డిసెంబర్ 21న జరగబోయే ఖమ్మం బహిరంగ సభకు అధినేత చంద్రన్న వస్తున్నారని, ఈసభను అందరం కలిసి విజయవంతం చేద్దామని అన్నారు. రాష్ట్రంలో పార్టీ గెలిచే నియోజకవర్గాల్లో పినపాక అసెంబ్లీస్థానం ముందు వరుసలో ఉంటుందన్నారు. యువత,మహిళలను ప్రోత్సహించాలన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రజలకు చేరువకావాలని కేడర్‌కు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజు నాయక్,పినపాక నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాతా మాధవీలత, టిఎన్ టియుసి రాష్ట్రనాయకులు పోటు రంగారావు, వట్టం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడే కార్యకర్తలకు నాయకత్వ బాధ్యతలు

### టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

హైదరాబాద్(చైతన్యరథం), డిసెంబర్ 1: నల్గొండ పార్లమెంటు నియోజకవర్గంలోని హుజూరాబాద్ అసెంబ్లీ నియోకవర్గ ముఖ్యనాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈసమావేశంలో సభ్యత్వ నమోదు, ఖమ్మం బహిరంగ సభ, గ్రామ, మండల, మున్సిపల్ కమిటీల భర్తీ వంటి సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై చర్చించి కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని టిడిపి టిఎస్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తాను మారుమూల గ్రామం పేద కుటుంబం నుంచే వచ్చానన్నారు. కష్టపడే కార్యకర్తలు, యువకులకు నాయకత్వం ఇవ్వాలన్నదే పార్టీ నిర్ణయమన్నారు. నియోజకవర్గానికి 35వేల సభ్యత్వం ఖచ్చితంగా చేయాలన్నదిపార్టీ నిర్ణయమన్నారు. వార్డు, సర్పంచ్, ఎంపిటిసి, జడ్ పిటిసి, కౌన్సిలర్లు, కార్పొరేటర్ తదితర స్థానిక సంస్థల్లో పార్టీతరపున అభ్యర్థులను ముందుగానే ప్రకటిస్తామని అన్నారు. అందరూ కలసికట్టుగా గ్రామస్థాయినుంచి పార్టీని బలోపేతం చేసుకుందామని అన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ డిసెంబర్ 21న పార్టీ అధినేత ఖమ్మం బహిరంగ సభకు వస్తున్నందున విజయవంతానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజునాయక్,టిడిపి నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, మండలపార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



# జాతీయం
NATIONAL NEWS

# సుప్రీంకోర్టులో మహిళా ధర్మాసనం

### చరిత్రలో ఇది మూడోసారి



న్యూఢిల్లీ, డిసెంబరు 1: సుప్రీం కోర్టు న్యాయమూర్తులు హిమకోహ్లీ, బేల ఎం.త్రివేది సభ్యులుగా ప్రత్యే క మహిళా ధర్మాసనాన్ని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గురువారం ఏర్పాటు చేశారు. పలు కేసుల విచారణకు ఏర్పాటైన ఈధర్మాసనం ఓ అరుదైన ఆవిష్కరణ. సర్వోన్నత న్యాయ స్థానం చరిత్రలో ఇలా మహిళలతో ధర్మాసనం ఏర్పడటం ఇది మూడో సారి. 11వ నంబర్ కోర్టు హాల్‌లో ఈ ధర్మాసనం విచా రణ ప్రారంభించింది. వైవాహిక జీవితానికి సం బంధించిన 10 బదిలీ పిటిషన్లు, 10 బెయిల్ పిటిషన్ కేసులు, 9 సివిల్, 3 క్రిమినల్ కేసులు మొత్తం 32 పిటిషన్లు ఈ ధర్మాసనం విచారించనుంది.

మొదటి మహిళా ధర్మాసనం 2013లో న్యాయ మూర్తులు జస్టిస్ జ్ఞాన్ సుధా మిశ్రా, జస్టిస్ రంజనా ప్రకాష్ దేశాయ్‌తో ఏర్పాటు చేశారు. అయితే, అది అనుకోకుండా జరిగింది. నాడు న్యాయమూర్తి జస్టిస్ అఫ్తాబ్ ఆలం గైర్హాజరు కావడంతో మహిళా న్యాయ మూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటైంది. జస్టిస్ ఆర్ భానుమతి, జస్టిస్ ఇందిరా బెనర్జీలతో 2018లో రెండో ధర్మాసనం ఏర్పాటు చేశారు.

సుప్రీంకోర్టులో ప్రస్తుతం మహిళా న్యాయమూర్తు లు జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ బేలా త్రివేది ఉన్నారు. 1989లో ఈ సంఖ్య 11గా ఉండేది.

2021 ఆగస్టు 31న ప్రమాణం చేసిన జస్టిస్ బీవీ నాగరత్న 2027లో మొదటి మహిళా భారత ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాగా, సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తితో సహా 27 మంది న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు.



### ముంబై ఎయిర్‌పోర్ట్

# సర్వర్లు డౌన్

### కౌంటర్ల వద్ద భారీ క్యూలు

ముంబై, డిసెంబరు 1: దేశ వాణిజ్య నగరం, మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రం సర్వర్లు గురువారం డౌన్ అయ్యాయి. విమానాశ్రయంలోని టెర్మినల్ 2లో అన్ని వ్యవస్థలు స్తంభించాయి. దీని వల్ల విమాన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు విమానాల రాకపోకలు ఆలస్యమయ్యాయి. చెక్ ఇన్, లగేజ్ కోసం ప్రయాణికులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. సర్వర్ల క్రాష్ వల్ల కంప్యూటర్లు పని చేయకపోవడంతో ఎయిర్‌పోర్ట్ సిబ్బంది మ్యాన్యువల్ పద్ధతిని పాటించారు.ప్రయాణికులు పలు గంటలపాటు క్యూలల్లో నిలబడ్డారు. విమానాశ్రయం అంతటాగందరగోళం నెలకొంది.

కాగా, ఇబ్బందులు ఎదుర్కొన్న విమాన ప్రయాణికులు తమ వెతలను ట్విట్టర్‌లో వ్యక్తం చేశారు. చెక్ ఇన్‌కౌంటర్ వద్ద తనబ్యాగ్‌ను ఉంచిన వెంటనే సిస్టమ్ క్రాష్ అయినట్లు ఒక మహిళ పేర్కొన్నారు. ప్రయాణికుల అసౌకర్యాన్ని నివారించేందుకు తమ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు ఎయిర్‌ఇండియా ట్వీట్ చేసింది.ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 2లో రెండు గంటల తర్వాత సాధారణ పరిస్థితి ఏర్పడింది.

# అనేక మందిని మోసం చేసిన నకిలీ ఐపీఎస్ శ్రీనివాస్

### ఢిల్లీలో చక్రం తిప్పిన విశాఖ జిల్లా కిర్లంపూడి వాసి



న్యూఢిల్లీ, డిసెంబరు 1: సీబీఐ ఎఫ్ఐఆర్‌లో నకిలీ ఐపీఎస్ శ్రీనివాసరావు పాల్పడిన అనేక మోసాలను పేర్కొన్నారు. గత 26న రాసిన ఎఫ్ఐ ఆర్‌లో నమోదుచేసిన వివరాల ప్రకారం విశాఖ జిల్లా చిన్నవాల్తేర్ కిర్లం పూడికి చెందిన కోమిరెడ్డి శ్రీనివాస రావు సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్‌ని అని, సీబీఐ, ఈడీ కేసులను సెటిల్ చేయిస్తానని నమ్మబలికి పలువురిని మోసంచేశాడు. ఢిల్లీలో కొన్ని పను లు చక్కబెట్టి కోట్ల రూపాయలు వసూలుచేశాడు. ఐదు సంవత్సరాలుగా శ్రీనివాసరావు ఢిల్లీలో ఉంటూ,ఇక్కడి తమిళనాడు, మధ్యప్రదేశ్ భవన్‌లను అతను అడ్డాగా చేసుకొని సెటిల్మెంట్లు చేయించాడు. సీనియర్ ఐపీ ఎస్ అధికారిపేరు కూడాచెప్పి అనేక మందిని మోసం చేశాడు. తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాలరాజకీయ నాయకులతో శ్రీనివాసరావుకు సం బంధాలు ఉన్నాయి. శ్రీనివాస్ పైన ఇప్పటికే ఐపీసీ 419, 420 కింద పలు కేసులు నమోదయ్యాయి.

ఢిల్లీలో వినయ్ హొూండా కుమా రుడికి సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తాన ని మోసం చేశాడు.మార్గానా వెంకటే శ్వరరావు,రవికి చెందిన 2000వాహా నాలను ఢిల్లీలో నో ఎంట్రీ స్థలంలోకీ అనుమతించేలా పోలీసులతో మాట్లా డుతానని వారి వద్ద డబ్బు వసూలు చేశాడు. హైదరాబాద్ యూసుఫ్‌గూ దకు చెందిన మేలపాటి చెంచునాయుడుని మోసం చేశాడు. కాగా, శ్రీనివాసరావు కేసుకు సంబంధించి తెలం గాణ మంత్రి గంగుల కమలాకర్‌ను, టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రలను సీబీఐ అధికారులు గురువారం విచారించారు. నకిలీ సీబీఐ అధికారి శ్రీనివాసరావు కేసులో సాక్షిగానే తనను పిలి చినట్లు కమలాకర్ చెప్పారు. విచారణకు ఒక రోజు ముందు తనకు నోటీస్ ఇచ్చారన్నారు. శ్రీనివాస రావు ఫోన్‌లో తన నంబర్ ఉందని చెప్పారని, మళ్లీ విచారణకు రావాలని తనకేమీ చెప్పలేదని గంగుల తెలిపారు.

# విమాన ఇంధన ధరలు తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 1: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాలకు వాడే ఇంధనం (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్-ఏటీఎఫ్) ధరలను చమురు సంస్థలు 2.3 శాతం తగ్గించాయి.

ఈ మేరకు గురువారం ప్రకటన చేశాయి. ఏటీఎఫ్ కిలో లీటర్‌కు (వెయ్యి లీటర్లకు) 2,775 రూపాయలు తగ్గింది. ప్రభుత్వ యాజమాన్యంలోని ఇంధన రిటైలర్ల ధర నోటిఫికేషన్ ప్రకారం దేశ రాజధానిలో ఏటీఎఫ్ కిలోలీటర్ ధర రూ.1,17,587.64కి తగ్గింది. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ విదేశీ మారకపు ధరల సగటు రేటు ఆధారంగా ప్రతినెల 1వ తేదీన ఏటీఎఫ్ ధరను సవరిస్తారు. గత నెలలో కూడా దీని ధర కిలోలీటర్‌కు రూ.4,842.37 తగ్గించారు.






# జీ 20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన భారత్




యూరోపియన్ యూనియన్: ప్రతిష్ఠాత్మక జీ 20 ప్రెసెడెన్సీ అధ్యక్ష బాధ్యతలను గురువారం భారత్ లాంచనంగా స్వీకరించింది. ఈ బాధ్యతలను భారత్ సంవత్సరం పాటు నిర్వర్తించనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ ప్రాథమికంగా, మన ఆలోచనా ధోరణిలోనే మార్పు రావాలని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయీకరణ అనేది మనిషి కేంద్రంగా జరగాలని, ఆ దిశగా ఆలోచనల్లో మార్పు రావాలని పిలుపునిచ్చారు. ఇదిలావుండగా భారత్ జి-20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఒరిస్సా పూరిలోని ప్రముఖ సైకత చిత్రకారుడు సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన సైకత శిల్పం అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రతిష్ఠాత్మక జి-20 బాధ్యతలను భారత్ స్వీకరించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



## యుద్ధం ముగించడానికి పుతిన్‌తో చర్చలకు సిద్ధం

### అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

వాషింగ్టన్: రష్యా నాయకుడు నిజంగా యుద్ధాన్ని ముగించాలనుకుంటే వ్లాదిమిర్ పుతిన్‌తో మాట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ గురువారం చెప్పారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అమెరికా పర్యటన సందర్భంగా బిడెన్ మాట్లాడుతూ వాషింగ్టన్ పర్యటన తర్వాత పుతిన్‌తో మరోసారి మాట్లాడతానని తెలిపారు. మాక్రాన్‌తో సంయుక్త విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... అయితే పుతిన్‌ను సంప్రదించడానికి తక్షణ ప్రణాళికలు లేవని చెప్పాడు. "వాస్తవానికి మిస్టర్ పుతిన్‌తో మాట్లాడటానికి నేను సిద్ధంగా ఉన్నాను, అతను యుద్ధాన్ని ముగించడానికి ఒక మార్గాన్ని వెతుకుతున్నాడని నిర్ణయించుకోవడంలో అతనికి ఆసక్తి ఉంటే. అతను ఇంకా అలా చేయలేదు" అని బిడెన్ చెప్పారు.

"నా ఫ్రెంచ్, నాటో స్నేహితులతో సంప్రదింపులు జరిపి, పుతిన్ మనస్సులో ఏమి ఉందో చూడటానికి నేను అతనితో కూర్చోవడానికి సంతోషిస్తాను. అతను ఇంకా అలా చేయలేదు. అని వ్యాఖ్యానించారు. బిడెన్, మాక్రాన్ ఇద్దరూ రష్యా ఆక్రమణదారులతో పోరాడుతున్న ఉక్రెయి న్‌కు దీర్ఘకాలిక మద్దతును ప్రకటించారు.

# పాకిస్థాన్‌కు క్రూడాయిల్



## డిస్కౌంట్ ఇవ్వడానికి రష్యా నిరాకరణ

ఇస్లామాబాద్: పాకిస్థాన్ కు ముడిచమురుపై 30-40 శాతం డిస్కౌంట్ అందించడానికి రష్యా నిరాకరించిందని ది న్యూస్ ఇంటర్నేషనల్ గురువారం తెలిపింది. మాస్కోలో చర్చల సందర్భంగా పాక్ ప్రతినిధి బృందం ధరను తగ్గించాలని కోరడంతో రష్యా అంతకుముందు, బుధవారం, పాకిస్తాన్ ప్రతినిధి బృందంలో పెట్రోలియం రాష్ట్ర మంత్రి ముసాదిక్ మాలిక్, జాయింట్ సెక్రటరీ మరియు మాస్కోలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం అధికారులు, మాస్కోలో చర్చల సందర్భంగా డిస్కౌంట్ కోరారు. అంతర్జాతీయంగా వివిధ వాణిజ్య అంశాలు ముడివడి ఉన్నందున ప్రస్తుతం ఏమీ ఇవ్వలేమని రష్యా చెప్పడంతో చర్చలు ముగిశాయి. పాకిస్థాన్ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుంటామని, తర్వాత దౌత్య మార్గాల ద్వారా తన అభిప్రాయాన్ని పంచుకుంటామని రష్యా హామీ ఇచ్చిందని ది న్యూస్ ఇంటర్నేషనల్ నివేదించింది. రవాణా ఖర్చుతో డిస్కౌంట్ ధరపై ముడి చమురును దిగుమతి చేసుకునే అవకాశం గురించి చర్చించడానికి రష్యా అధికారులతో మాట్లాడటానికి పాకిస్తాన్ అధికారిక ప్రతినిధి బృందం నవంబర్ 29 న మాస్కో చేరింది. పారిశ్రామిక మంత్రిత్వ శాఖ మూలాలను ఉటంకిస్తూ జియో న్యూస్ ప్రకారం పాకిస్తాన్ యొక్క రిఫైనరీలలో రష్యన్ ముడి చమురును ప్రాసెస్ చేయవచ్చు, గతంలో ఒక ప్రైవేట్ రిఫైనరీ రష్యన్ ముడి చమురును పూర్తి ఉత్పత్తులను పంపిణీ చేయడానికి ఉపయోగించింది. అయితే విశ్వసనీయమైన, మంచి ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న తన పెద్ద క్లయింట్ దేశాలకు తగిన సమయంలో రష్యా అందిస్తున్న ధరలకే ముడి చమురును అందించగలదని రష్యా వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం అన్ని వాల్యూమ్‌లు పెద్ద కొనుగోలుదారులతో కట్టుబడి ఉన్నట్లు వారు చెప్పారు. కరాచీ నుండి పంజాబ్‌లోని లాహోర్ వరకు ఏర్పాటు చేయనున్న పాకిస్తాన్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్ యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ కు తన నిబద్ధతను గౌరవించాలని రష్యాను పాకిస్తాన్ కోరింది.

## ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



సత్యసాయి జిల్లా (చైతన్యరథం) డిసెంబరు 01: నేటి నుంచి చేపట్టబోయే 'ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి అనే కార్యక్రమ్యాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా టీడీపీ అధ్యక్షుడు బికె. పార్థసారథి సూచించారు. పెనుకొండ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గం స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో కన్నీరు పెడుతున్న తెలుగుతల్లి

● గుంటూరులో తెలుగుయువత ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



గుంటూరు (చైతన్యరథం) డిసెంబరు 01: వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్ అంధకారంలో కూరుకుపోయి తెలుగుతల్లి కన్నీరు పెడుతుందని, చివరకు ప్రభుత్వ కార్యక్రమాలలో మా తెలుగుతల్లికి మల్లెపూ దండ పాటను కూడా ఎత్తువేశారని తెలుగు తల్లికి ఇదేం ఖర్మ "అరాచకపు తిరిగి పూర్వవిభవం తీసుకొచ్చే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రజలదే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి "పోరాటంలో చంద్రన్నతో భాగస్వాములయ్యి చేయి చేయి కలిపి నూతనాధ్యాయానికి శ్రీకారం చుట్టాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న "ఇదేం ఖర్మ" కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఉన్న పార్కులో గల తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం " ఇదేం ఖర్మ " కార్యక్రమానికి తెలుగుయువత మద్దతుగా పోస్టర్లు స్టిక్కర్ల ఆవిష్కరించారు. వాహనాలకు గోడలకు స్టిక్కర్లు పోస్టర్లు అతికించారు. అనంతరం 9261292612 నంబరుకు మిస్ కాల్ ఇచ్చి "ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# పేదలకు యరపతినేని ఆర్థిక సాయం



దాచేపల్లి (చైతన్యరథం) డిసెంబరు 01: దాచేపల్లి టౌన్ నడికుడి గ్రామంలో జరిగిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి - ఇదేం ఖర్మ మన గురజాలకి" కార్యక్రమంలో భాగంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సమస్యల గురించి నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలుసుకుంటున్న క్రమంలో దూలం పూర్తిగా వంగిపోయి ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్న యరమాల చిన్న మంగయ్య నివాసాన్ని సందర్శించి తక్షణమే ఆర్థిక సాయం కింద రూ.10,000లు అందజేశారు. అదే గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వేల్పుల ఆనందరావుకి మందుల నిమిత్తం రూ.5,000, మంగళగిరి హుస్సేన్‌కి రూ.3,000 మంగళగిరి కృపారావుకి మందుల నిమిత్తం రూ.2,000 అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పత్రా కోటేశ్వరరావు కొడుకును పరామర్శించి రూ.1,000 ఆర్థిక సాయం చేశారు.

# మైనార్టీలంతా ఒకే తాటిపైకి రావాలి : తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) డిసెంబరు 01: మైనార్టీలంతా ఒకే తాటిపైకి రావాలని, జగన్‌రెడ్డి పాలనలో మైనార్టీలు దగాకు గురౌతున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని కాకాని నగర్‌లో జరిగిన మైనార్టీ సెల్ ప్రమాణస్వీకారాన్ని ఆమె హాజరైయ్యారు. అనంతరం టీడీపీ నేతలతో కలిసి కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు రంజాన్ తోఫా, దుల్హన్ స్కీమ్, దుకాణ్ అవర్ మకాన్, మైనారిటీ కార్పొరేషన్ లోన్లు, రంజాన్ పండుగ సందర్భంగా మసీదుల మరమ్మత్తులకు నిధులు కేటాయించడం జరిగింది. ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి మైనారిటీలు అణిచివేతకు గురికాబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి షేక్ కరీముల్లా, మైనారిటీ నేతలు మరియు టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పులివర్తి నాని ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ - మన రాష్ట్రానికి



చంద్రగిరి (చైతన్యరథం) డిసెంబరు 01: రాష్ట్రానికి ఇదేమి ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, తిరుమలనగర్‌లో పులివర్తి నాని పర్యటించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ తూర్పులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' ప్రారంభం



విజయవాడ తూర్పు (చైతన్యరథం) డిసెంబరు 01: రాష్ట్రం గాడిలోకి రావాలన్నా, యువతకు బంగారు భవిష్యత్తు కావాలన్నా, కార్మికులకు ఉపాధి దొరకాలన్నా, ప్రజల కష్టాలు తీరాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందేనని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. అబద్ధాల ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిని ఇంటికి సాగనంపడానికి ప్రజలు కూడ సిద్ధంగా ఉన్నారని, అది వారి మాటల్లో వ్యక్తమవుతోందని తెలిపారు. గురువారం ఉదయం 13వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ రాష్ట్రానికి" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాలనీలోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం కరపత్రాలను ఇచ్చి ప్రజల వద్ద నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము "ఇదేం ఖర్మరా" అని ప్రజలవద్దకు వెళ్లగానే ప్రజలకు కూడా "ఇంత ఖర్మ పట్టిందేంటండీ మన రాష్ట్రానికి?" అంటూ ముందుకొస్తున్నారని తెలిపారు. అన్నిరంగాల ప్రజలను జగన్ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి రావాలని వారంతా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి తప్పులు చేయడమే ధ్యేయంగా, అబద్ధాలే వాస్తవాలుగా ప్రచారం చేస్తూ ముందుకెళుతున్నారని తెలిపారు. క్విడ్-ప్రో-కో (నీకది-నాకిది) క్రింద టీవీ ఛానల్, పత్రిక ఏర్పాటు చేసుకొని తనకు ప్రచారం చేసే ఛానళ్లు, పత్రికలు లేవని జగన్మోహన్ రెడ్డి పచ్చి అబద్ధాలు ప్రజల వద్ద వల్లించడం దారుణమని అన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో వసతులు కల్పించాలి

● టీఎన్ఎస్ఎఫ్ నేత కూరపాటి హనుమంతరావు డిమాండ్



గురజాల (చైతన్యరథం) &రౌ+‹ sÆ 01: సంక్షేమ హాస్టల్ పోరు బాట కార్యక్రమంలో భాగంగా పల్నాడు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పిడుగురాళ్ల టౌన్ గిరిజన సంక్షేమ ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని సభ్యులు సందర్శించారు. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు మరుగుదొడ్లు, భోజనం, ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన నేతలు విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం అధ్యక్షులు గడిపూడి శ్రీకాంత్, పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి ఇర్షాద్, నరసరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు యేనుగంటి భార్గవ్‌సాయి, గురజాల నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నిఖిల్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో సంక్షేమ హాస్టల్స్ జైల్ కన్నా దారుణం : ప్రణవ్ గోపాల్



విశాఖ (చైతన్యరథం) డిసెంబరు 01: ఏపీలో సంక్షేమ హాస్టల్స్ జైల్ కన్నా దారుణంగా ఉన్నాయని, చాలా హాస్టల్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని, మౌలిక సదుపాయాలు లేవని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విశాఖపట్టణంలో మీడియాతో మాట్లాడుతూ మంత్రులు ఎందుకు సంక్షేమ హాస్టల్స్‌ను సందర్శించడం లేదని ప్రశ్నించారు. మెస్ చార్జీలు పెంచలేదని, నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వడం లేదని విమర్శించారు. టిఎన్ఎస్ఎఫ్ నేతలు హాస్టల్స్‌ను సందర్శిస్తుంటే... ఆంక్షలు పెట్టారని, సర్క్యులర్ జారీ చేశారని మండిపడ్డారు. సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టల్స్ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 5న రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్‌ల వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# కందుల ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం

● ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ



మార్కాపురం (చైతన్యరథం) డిసెంబరు 01: వైసిపి అసమర్థపాలను గురించి తెలియజేసే " ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి " కార్యక్రమం మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 6వ వార్డులోని నాయుడు బజార్, రథం రోడ్, అమ్మవారిశాల బజార్ తదితర ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి "ఇదేం కర్మ " పోస్టర్‌ను అందజేశారు. ఈ ప్రభుత్వంలో మిమ్మల్ని బాధించే అంశాలు ఏంటో చెప్పాలని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను నమ్మించి ఇప్పుడు నట్టేట ముంచారని ఇప్పుడు నిరుద్యోగులు ఇదేం ఖర్మ అంటున్నారని, చుక్కలను అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని, మండిన ధరలతో సామాన్య ప్రజలు " ఇదేం ఖర్మ " అంటున్నారని, ఎన్నికల ముందు మద్య నిషేధం అంటూ ఇప్పుడు సొంత బ్రాండ్లు మరియు నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూన్నారని మద్యపానప్రియులు ఇప్పుడు "ఇదేం ఖర్మ " అంటున్నారని అంటూ కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. గ్రామాల్లో వైసీపీ నాయకులు ఇసుక మాఫియా అవతారం ఎత్తి సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్భరమైన రోడ్లతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని ఈ మూడున్నర సంవత్సరంలో ఒక్క తట్ట మట్టి పోయలేదని ప్రజలు రోడ్డుమీద ప్రయాణిస్తూ నాసిరకం రోడ్లను చూసి "ఇదేం ఖర్మ " అంటున్నారని రైతులు నాసిరకం విత్తనాలతో పురుగుమందులతో కుదేలవుతున్నారు అని రైతులకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు.

# పేద ప్రజల కడుపు కొట్టిన జగన్‌రెడ్డి

● పిఠాపురంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన వర్మ



పిఠాపురం (చైతన్యరథం) డిసెంబరు 01: ప్రతి వారం వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా అన్న క్యాంటీన్ పేరుతో పేదలకు ఉచితంగా భోజన సదుపాయం కలిపిస్తున్నామని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు వర్మ పాల్గొన్నారు. అనంతరం పేదలకు భోజనాలు వడ్డించి వారితో పాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ఆశిస్సులతో వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా అన్న క్యాంటిన్ ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ప్రతి పేదవారికి గుప్పెడు భోజనం రూ.5లకే అందించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, జగన్‌రెడ్డి పాలనలో పేదవాడి కడుపుకొట్టి అన్న క్యాంటీన్లు మూసివేయడం దారుణమన్నారు. పేదవాడు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతోనే టీడీపీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లు ద్వారా భోజనం అందిస్తున్నామని వర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ కబ్జాలు, దౌర్జన్యాలు ఎక్కువైయ్యాయి

● వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన గౌరు వెంకటరెడ్డి దంపతులు



పాణ్యం (చైతన్యరథం) డిసెంబరు 01: వైసీపీ నాయకులు చేపట్టిన భూ కబ్జా మాఫియా ప్రాంతాలను టీడీపీ నేతలు గౌరు చరిత వెంకటరెడ్డి దంపతులు పరిశీలించారు. గురువారం నియోజకవర్గం కల్లూరు మండలం లక్ష్మీపురం, దుపాడు సర్వే నంబర్ పరిధిలో ఉన్న జగన్నాథ గట్టు 7వ కొండ దగ్గర వైసీపీ నాయకులు అక్రమంక కొండని తవ్వి దాదాపు 105 ఎకరాల ప్రభుత్వ భూమినీ అక్రమంగా, దౌర్జన్యంగా తవ్వి, మట్టిని అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. స్థానిక వైసీపీ నాయకుల ప్రోత్సాహంతో వెంచర్లు వేసి ప్లాట్లు మార్పు చేసి దోచుకుంటున్నారని అన్నారు. 44వ జాతీయ రహదారి సమీపంలో ఉన్న టిడ్కో ఇళ్ళు ఎదురుగా ఉన్న కొండలను తవ్వడంతో పాటు పలువురిని బెదిరించి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక భూ ఖబ్జాలు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి అని ప్రజలకు సాగు చేసుకునేందుకు ఇచ్చే భూములను దోచుకోవడం దుర్మార్గమన్నారు. బాధితులకు టీడీపీ అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని వెంకటరెడ్డి దంపతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి

● గాజువాకలో పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇదేమీ ఖర్మ



గాజువాక (చైతన్యరథం) డిసెంబరు 01: టీడీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇదేమి కర్మ – ఈ రాష్ట్రానికి అనే చారిత్రాత్మక కార్యక్రమాన్ని గాజువాక జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాజకీయంగా భూస్థాపితం అవుతుందని విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. 46 రోజులపాటు గాజువాక నియోజవర్గంలో ఇంటింటా జరిగే ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని పాత గాజువాక జంక్షన్లో లాంఛనంగా ప్రారంభించారు. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. ఇదేమి కర్మ అనే కార్యక్రమానికి వస్తున్న స్పందన చూసి వైకాపా నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఎన్ని కుట్రలు పన్నినా లక్షలాది మంది ప్రజలు యాత్రలో పాల్గొంటూ ఈ ప్రభుత్వానికి రాజకీయంగా చరమగీతం పాడడానికి ఎదురుచూస్తున్నారని అన్నారు.

# గ్రాడ్యుయేట్ ఓట్ల తిరస్కరణపై విచారణ చేపట్టాలి

• అనంత కలెక్టర్‌కు ఫిర్యాదు



**అనంతపురం (చైతన్యరథం) డిసెంబరు 01:** పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓట్ల నమోదులో అకారణంగా ఓట్లను తిరస్కరించి ఉంటే సమగ్ర విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమారి నాగలక్ష్మి టీడీపీ నేతలకు హామీ ఇచ్చారు. గురువారం టీడీపీ నేతలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, సింగనమల ద్విసభ్య కమిటీ సభ్యుడు అలం నరసానాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.స్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణలు కలిసి ఓట్ల తిరస్కరణపై ఫిర్యాదు చేసారు. మొత్తం మూడు పాత జిల్లాలలో కలిపి దాదాపు 70 వేల ఓట్లు తిరస్కరించారని తెలిపారు. ఒక్క అనంతపురం టౌన్‌లోనే 8351, కర్నూల్ జిల్లా కల్లూరు మండలంలో, 5816, కర్నూల్ పట్టణంలో 2746,కడప టౌన్‌లో 3767, కూడేరు మండలంలో 494, ఇలా ప్రతి చోటా వందల, వేల సంఖ్యలో తిరస్కరించారని తెలిపారు. ఎందుకు తిరస్కరించారనే దానిపై ఓటర్లకు బీఎల్వోలు ఎలాంటి సమాధానం చెప్పడం లేదని, తహసీల్దార్లు తిరస్కరించారని చెబుతున్నారని ఆమెకు వివరించారు. అనంతపురం, కల్లూరు మండలాల్లో వేల సంఖ్యలో అకారణంగా తిరస్కరించారని ఫిర్యాదు చేసారు. బీఎల్ఓలు విచారణకు ఇంటి దగ్గరకు పోకుండానే, ఓటరు అందుబాటులో లేడనో, లేక మరో కారణం వ్రాసి తిరస్కరించారని, కర్నూల్, అనంతపురం జిల్లాలలో ఒకే నియోజకవర్గంలోని మండలాలు రెండు జిల్లాల పరిధిలో ఉన్నాయి. ఇక్కడ ఓటర్లు జిల్లా విషయంలో తికమక పడ్డారు. మండలం సరిగానే వేశారు. దీన్ని సరిదిద్దే అవకాశం వున్నా , అఖరు వరకు అలాగే పెట్టుకొని, ఆఖరి రోజు తిరస్కరించారని వివరించారు. కొన్ని చోట్ల టీచర్ల ఓటును ఎక్కించారు. వారిదే గ్రాడ్యుయేట్ ఓటును తిరస్కరించారని తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీకి సంబంధించి ఎలాంటి విచారణ చేయకుండానే ఆఫీస్‌లో కూర్చునే తిరస్కరించారని, ఇంటర్ సర్టిఫికెట్ వున్నా తిరస్కరించారని, ఇప్పుడు అడుగుతుంటే మళ్లీ అప్లై చేసుకోమని చెబుతున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అన్ని విషయాలను విన్న కలెక్టర్ మాట్లాడుతూ తిరస్కరణపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు. ఇప్పటికే అధికారులను ఆదేశించామని సమగ్రంగా తిరస్కరణకు కారణాలు తెలపాలని కోరామన్నారు. అకారణంగా తిరస్కరించి ఉంటే అలాంటి వారు ఫిర్యాదు చేయాలనీ ఆమె చెప్పారు. టీడీపీ నేత ఆదినారాయణ మట్లాడుతూ మా ఇంట్లో నాలుగు ఓట్లు ఉంటే మూడు ఎక్కించి ఒక ఓటు తిరస్కరించారని సాక్షాధారాలతో సహా చూపించారు.

# ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

• శ్రేణులకు సుగుణమ్మ పిలుపు

**తిరుపతి (చైతన్యరథం) డిసెంబరు 01:** నేటి నుంచి టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మన్నూరు సుగుణమ్మ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాదుడే బాదుడు కార్యక్రమం ఏవిధంగా విజయంతంగా నిర్వహించారో అదేవిధంగా స్థానిక సమస్యలపై ఇదేం ఖర్మ మన తిరుపతికి అని తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, నగర కమిటీ మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్లు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు (చైతన్యరథం) డిసెంబరు 01:** గుంతకల్లు నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ ఆయన క్యాంపు కార్యాలయం నందు నేటి నుంచి ప్రారంభమయ్యే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం యొక్క పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకుడు మరియు కార్యకర్తలు అందరు కలసి కట్టుగా పోరాడి ప్రస్తుతం మన రాష్ట్ర పరిస్థితిని జగన్ రెడ్డి ప్రజలపై వేస్తున్న జే టాక్స్ గురించి ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేసి రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా చంద్రబాబుని గెలిపిస్తేనే రాష్ట్ర మరియు ప్రజల మనుగడకు బాగుంటదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్ కుమార్ గౌడ్, తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుమ్మనూరు వెంకటేష్, రాయల రామయ్య, కేశప్ప, పాల మల్లికార్జున, హనుమంతు, బండారు రామన్న చౌదరి, బీఎస్.కృష్ణ రెడ్డి, ముక్కన్నగారి రామాంజినేయులు, జింకల జగన్నాథ్, ఫజులు, నందీశ్వర్, గిడ్డయ్య,రాము, షరీఫ్, పీకేసీ గోపాల్, ఫ్రూట్ మస్తాన్, శ్రీరాములు, మహాదేవ్, లక్ష్మి, లక్ష్మి,చిన్న ఎల్లప్ప,రాయల్ వెంకటేష్, వాల్మీకి లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వైఫల్యాలపై సమిష్టి పోరు: కాలవ పిలుపు



**రాయదుర్గం (చైతన్యరథం) డిసెంబరు 01:** వైసీపీ నాయకుల అవినీతి, అక్రమాలను ఎక్కడికక్కడ ఎండగట్టడానికి టీడీపీ నాయకులు సిద్ధం కావాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఆయన రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డు ఇన్‌ఛార్జీల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గమైన పాలనలో అవినీతి పరులు, దళారులు రాజ్యమేలు తున్నారన్నారు. సామాన్య ప్రజలకు మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. వైసీపీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం లేకపోవడం దురదృష్టకరన్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో చేసిన శపథం నెరవర్చడానికి ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా పనిచేయాలన్నారు. పార్టీని గెలుపించుకోవాలనే భావన, ఆలోచన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకునిలో వచ్చినప్పుడే గెలుపు సునాయాసంగా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ నాయకులు అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తారన్నారు. వారి దౌర్జన్యాలు ఎదుర్కోడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలన్నారు. కొత్త ఓటర్ల జాబితాలో దొంగ ఓటర్లను గుర్తించాలన్నారు.

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో వైసీపీ నాయకులు సహజ వనరులను యధేచ్ఛగా దోచుకొంటున్నారని ఆరోపించారు. ఇసుక, మట్టినే కాకుండా సరికొత్త అవతారం ఎత్తి అక్రమంగా డీజిల్ ను సరఫరా చేస్తున్నారన్నారు. మూడున్నరేళ్లలో ఎమ్మెల్యే కాపు చేసిన అభివృద్ధి శూన్యమేనన్నారు. అభివృద్ధి మరచి అక్రమ సంపాదన కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడన్నారు. అతని దౌర్జన్యాలు, అవినీతి అక్రమాలను ప్రతి ఒక్కరు ప్రశ్నించాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కాపుపై విచారణ చేయించి, అతని అవినీతి, అక్రమాలను బట్టబయలు చేస్తానని హెచ్చరించారు. సహజవనరులను ఇష్టానుసారంగా దోచుకొంటున్న, కర్ణాటక మద్యాన్ని రాయదుర్గంలో విచ్చలవిడిగా అమ్ముతున్న వైసిపి నాయకులపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్ కురుబ ప్రశాంతి, వార్డు ఇంఛార్జీలు గాజుల వెంకటేశులు, పోరాళ్ల పురుషోత్తం, బండి భారతి, జ్యోతి, ఇనాయత్, బీగాల వేణు, కరెన్న, భలే శంకర్, ఎల్లప్ప, పైతోట రామంజి, మధు, నాగరాజు, కావలి రవి, రాపుత్ రాజశేఖర్, ఆనంద్, దబ్బిడి శివ,గుద్దిటి లోకేష్, ఆటో వెంకటేశులు, నాగరాజు నాయక్, ఘోర ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి

**• పాల్గొన్న పలువురు టీడీపీ ముఖ్య నేతలు**



పాతపట్నం (చైతన్యరథం) **డిసెంబరు 01:** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో పాతపట్నం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు కూన రవికుమార్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గాదు చిన్ని కుమారి లక్ష్మి, రాబిన్ శర్మ టీం పార్లమెంట్ ఇన్‌చార్జ్ అజయ్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యాదర్శి పిరుకట్ల విఠల్, ఆర్.టి.ఎస్ ట్రైనర్ విమలరాణి, సంతోష్, మరియు పాతపట్నం నియోజకవర్గం ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ పోస్టురు విడుదల చేసిన బోడె ప్రసాద్



పెనమలూరు (చైతన్యరథం) **డిసెంబరు 01:** ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పెనమలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యానించారు. ముందస్తు సన్నాహక సమావేశాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. బాదుడే బాదుడు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విధంగానే ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన పోస్టురును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ పోస్టు ఆవిష్కరించిన రావి వెంకటరమణ



గుడివాడ (చైతన్యరథం) డిసెంబరు **01:** టీడీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇదేమి కర్మ - ఈ రాష్ట్రానికి అనే చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రావి వెంకటరమణ శ్రేణులకు కోరారు. ఈ మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరులో ఇదేం ఖర్మ సన్నహక కార్యక్రమం



గూడూరు (చైతన్యరథం) **డిసెంబరు 01:** చిట్టమూరు మండలం రంగనాధ పురం గ్రామం నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్‌లను ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి ఈ ప్రభుత్వ పాలనలో బాధించే అంశాలను అడిగి అభిప్రాయం సేకరణ తీసుకుంటున్న మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, అరవపాలెం సర్పంచ్ రాజేష్‌రెడ్డి, గ్రామం నాయకులు సుధాకర్‌రెడ్డి, పరంధామయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చెంచురామచారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు యాత్రను జయప్రదం చేయాలి

**• ఏర్పాట్లును పరిశీలించిన టీడీపీ నేతలు**



నిడదవోలు (చైతన్యరథం) **డిసెంబరు 01:** నిడదవోలు నియోజకవర్గంలో నేడు జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లును తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బూరుగుపూడి శేషారావు కలిసి పరిశీలించారు. చంద్రబాబు యాత్రకు ప్రజల నుంచి పెద్దఎత్తున సంఘీభావం వస్తుందని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల పాలిట ఇదేం ఖర్మ



మంగళగిరి (చైతన్యరథం) **డిసెంబరు 01:** ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి పట్టణ, 27 వార్డ్, మార్కండేయ కాలనీలో, మంగళగిరి పట్టణ ప్రజల పాలిట "ఇదేం ఖర్మ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, పందేటి తిరుపతయ్య, వద్దంటే వీరాంజనేయులు, పందేటి మణికంఠ, వాకా మాధవరావు, షేక్ సుభాని, వాసా పద్మావతి, బైరబోయిన శ్రీనివాస రావు, చింత వెంకటేశ్వరావు, వనమా సురేష్, దివి లక్ష్మి, షేక్ హుస్సేన్ కొత్తపేట, మన్యం నవీన్, కోప్పూరి రాంబాబు, నందూరి పురుషోత్తమరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

**• మాటామంతి కార్యక్రమంలో మండిపడ్డ తెలుగు మహిళలు**



గన్నవరం (చైతన్యరథం) **డిసెంబరు 01:** గ్రామాలలో మద్యం షాపులు లేకున్నా బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందని.. నిరుపేదల బంజరు భూములు జగనన్న లేవట్ల కోసం ప్రభుత్వం లాక్కోవడంపై తెలుగు మహిళ నేతల మండిపడ్డారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండలి బుద్ధప్రసాద్ సూచనల మేరకు గురువారం కోడూరు మండల పరిధిలోని వి కొత్తపాలెం, మాచవరం గ్రామాలలో కృష్ణా జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత ఆధ్వర్యంలో మాట మంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వి. కొత్తపాలెం ఎస్సీవాడలో మహిళల సమస్యలు తెలుసుకున్నారు. మేము అధికారంలోకి వస్తే సంపూర్ణ మధ్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు గ్రామాలలో కూడా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ఉన్నారని నివాసాల మధ్య బెల్ట్ షాపులు ఉండుట కారణంగా నిత్యం మధ్యాహ్నాం సేవిస్తూ సన్న చిన్న కారు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. జగనన్న లేఔట్ల కోసం నిరుపేదల బంజరు భూములు నిర్ధాక్షిణ్య లాక్కున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, రాష్ట్ర అంగన్వాడీ అధికార ప్రతినిధి సుంకర లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిదులు పాలపర్తి పద్మజ, మల్లంపాటి విజయలక్ష్మి, పాలడుగు వినీల, మైనేని ఇందిరా, కార్య నిర్వాహక కార్యదర్శి దివి యుగంధరి. వాలిశెట్టి హైమవతి, కొత్తపాలెం మాజీ సర్పంచ్ రేపల్లె, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు : ఎరిక్షన్‌బాబు



**యర్రగొండపాలెం (చైతన్యరథం) డిసెంబరు 02:** దోర్నాల మండలం కోర్రప్రోలు గిరిజన గూడెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని, నిత్యం ప్రజలపై భారాలు, పన్నుల మోత వేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన ద్రోహి జగన్ రెడ్డి

● టీడీపీ ఎస్టీ సెల్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ




**గుంటూరు, డిసెంబరు 01(చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి గిరిజనులను అణచివేస్తోందని టీడీపీ గిరిజన నాయకులు మండిపడ్డారు. జగన్ రెడ్డి గిరిజన ద్రోహి అని గురువారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బెంటో ఒరియా, వాల్మీకి, బోయ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదనపై నివేదిక కోరుతూ అక్టోబరు 12న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.52 తీసుకొచ్చి ఏకసభ్య కమిషన్ నియమించడాన్ని వారు వ్యతిరేకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గిరిజనులను అణచివేయడానికే జీవో నెం. 52 విడుదల చేసి శ్యామూల్ ఆనంద్ ఏకసభ్య కమిటీని నియమించారని టీడీపీ ఎస్టీ సెల్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ మండిపడ్డారు. ఈ జీవో ద్వారా ఇతర కులాలను గిరిజనుల్లో చేర్చితే రాష్ట్రంలోని 30 లక్షల మంది గిరిజనులు నష్టపోతారన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచకుండా ఇతర కులాలను ఎస్టీ జాబితాలో ఎలా చేర్చుతారని ప్రశ్నించారు. కేంద్రం ఎన్.ఎస్.ఎఫ్.టి.డి.సి ద్వారా నిధులు ఇస్తున్నా ఎస్టీ కార్పొరేషన్ రుణాలను వైసీపీ ప్రభుత్వం నీరుగార్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాస్తున్నా నోరు మెదపలేని వైసీపీ గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎస్టీ కమిషన్ చైర్మన్ తక్షణం రాజీనామా చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

## రాష్ట్రాన్ని అధోగతి పాలుజేసిన జగన్‌రెడ్డి : ఆలపాటి రాజా



**తెనాలి (చైతన్యరథం) డిసెంబరు 01:** ఏపీ సీఎం జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలోని అన్ని వర్గాలు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని అనుకుంటున్నారని అదే నినాదంతో ఈరోజు నుండి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ప్రజల్లోకి వెళ్ళడం జరుగుతుందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక టీడిపి కార్యాలయంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆలపాటి రాజా మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. అని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజదాని అమరావతిని అదోగతి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఒక్కో ఇంటికి వెళ్ళి ఈ ప్రభుత్వం మిమ్మల్ని బాధించే అంశాలు ఏవి అని అడిగి వారిచేత ఒక డిక్లరేషన్ ఫార్మ్ పూర్తి చేయించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన యనమల కృష్ణుడు



**తుని (చైతన్యరథం) డిసెంబరు 01:** ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి వినూత్నంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి వాల్ పోస్టర్లను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యనమల కృష్ణుడు గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు తెలుసుకునేందుకే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

● చదలవాడ అరవిందబాబు



**నరసరావుపేట (చైతన్యరథం) డిసెంబరు 01:** వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలతో ప్రజల భవిష్యత్తు అంధకారంగా మారిన తీరును తెలియజేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టే 'రాష్ట్రానికి ఇదేమి ఖర్మ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. స్థానిక రామిరెడ్డిపేట క్లస్టర్, యూనిట్ ఇన్చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 45 రోజుల పాటు రాష్ట్రానికి ఇదేమీ ఖర్మ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో కొనసాగుతుందని తెలిపారు. సీఎం జగన్‌రెడ్డి ప్రభుత్వ ఆరాచకాలను ఎండగడుతూ, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను వివరిద్దామన్నారు. వైసీపీ పాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపుతూ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తోందని మండిపడ్డారు. సంక్షేమ పథకాల్లోనూ కోతలు విధిస్తూ అర్హులైన పేదలకు అన్యాయం చేస్తోందన్నారు. పార్టీ నిర్దేశించిన ప్రకారం ఇదేమీ ఖర్మ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంఛార్జీలు వాళ్లకు కేటాయించిన గ్రామాల్లో, వార్డుల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన.. సమగ్ర భూ సర్వే చేయాలి

**వినుకొండ (చైతన్యరథం) డిసెంబరు 01:** రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుందని, అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించకుండా జగన్ రెడ్డి ప్రభుత్వం దగా చేస్తుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. వినుకొండ మండలంలోని శివాపురం లోని కొన్ని ప్రాంతాల్లో అలాగే పార్వతీపురం, గ్రామాల్లో బుధవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించగా ఆయన హాజరై ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ గత ఏడాది నల్ల తామర పురుగు ఆశించి మిర్చి రైతు నట్టేట మునిగి తీవ్రంగా నష్టపోతే ఇప్పటికీ ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. అధిక ప్రశ్నలతో పంటలు నష్టపోయి అప్పుల పాలై రైతులు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటు అన్నారు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలను కూడా నేటికీ ప్రభుత్వం ఆదుకో లేదంటే రాష్ట్రంలో ఎంతటి రైతు వ్యతిరేక పాలన సాగుతుందో అర్థమవుతుందన్నారు.


ఎందుకు భయం
జగన్ రెడ్డి?
చంద్రబాబు గారు పోలవరం వెళ్తే
ఎందుకు అడ్డుకున్నావ్?
నువ్వేమీ చేయలేదని
ప్రజలకు
తెలిసిపోతుందనా?


చేతకాకపోతే తప్పుకోండి
పోలవరం నేను పూర్తి చేస్తా
- నారా చంద్రబాబు నాయుడు గారు
మీరు తప్పుకోండి..
నేను చేసి చూపిస్తా
పోలవరం ఎందుకు పూర్తవదో చూస్తా • సీఎం జగన్‌కు చంద్రబాబు సవాల్
ఫ్యాన్ స్విచ్ ఆపితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని వ్యాఖ్య
2లో
ముంపు మండలాల్లో వరద బాధితులకు పరామర్శ
అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గన్నవరంలో కూలిన ఇంటిని పరి
జగన్ రెడ్డీ! మీ సమాధానం ఏంటి?
మీ చేతుల్లో ఏం లేదన్నప్పుడు
తప్పుకోండి మరి!